

# నీవన్నది నిజం

మురళీకృష్ణ

"ఇంత ఇష్టంలేనప్పుడు నన్నెందుకు పెళ్ళి చేసుకున్నారు మరి? నన్నిలా చిత్రవధ చేయడానికా?"

"....................."

"కట్టుకున్న మగవాడు అనుక్షణమూ పరాయి ఆడదాన్ని గురించి కలవరిస్తూ, పలవరిస్తూ తనను నిర్లక్ష్యం చేస్తోంటే, ఏ ఆడది సహిస్తుంది? నేనంటూ ఒక వ్యక్తిని మీ ప్రేమ, ఆప్యాయత కోరుతూ మీ కళ్ళ ముందు తిరుగుతున్నాననే విషయం మీరేనాడయినా గుర్తించారా అసలు?"

"........." కిటికీ నానుకుని నిల్చుని, భార్య వంక తీక్షణంగా చూస్తున్న కరుణాకరం జవాబు చెప్పలేదు. అతడి కళ్ళలో కోపం స్పష్టంగా కన్పిస్తోంది.

"నేను దగ్గరికివస్తే చాలు, ఏదో చీడపురుగును చూసినట్టు చూస్తారే - నాకు మాత్రం మనసంటూ వుండదా బాధపడటానికి? ... పెళ్ళయిన ఈ సంవత్సరకాలంలో ఏ నాడయినా మీనుండి ఆప్యాయంగా ఓ పిలుపు, ఓ మంచిమాట వినగలిగానా?" కళ్ళలోని ఉక్రోషం వెనుక దాగిన కన్నీటిని ఆపుకునే ప్రయత్నం చేస్తూ అంది శారద.

"......" ఈమారు కూడా అతడు జవాబు చెప్పలేదు.

"ఏమిటి నాలో లోపం? ఎందుకు నన్నిలా శిక్షిస్తున్నారు?...పోనీ, నా లోపమేమిటో చెప్పండి, దిద్దుకొంటాను."

".........."

"మీ ఎదురుగా నేను రాకూడదు. మీకు కావలసినవి నేను అందివ్వకూడదు. మీ చుట్టుప్రక్కల నా గాలి కూడా సోకకూడదు....మీరు అగ్నిసాక్షిగా తాళిగట్టిన భార్యగా ఈ ఇంట్లో నా స్థానం ఇంతేనా? ఆఖరికి-నా వునికి కూడా మీరు సహించలేరు...ఇప్పుడు సమయానికి అత్తయ్య, శోభ, గోపీ ఎవ్వరూ ఇంట్లో లేకుంటే మీకు కాఫీ తెచ్చివ్వడం నేను చేసిన తప్పు అంతేగా? అందుకేగా మీకంత కోపం? ఈ మాత్రానికే నన్ను నానా మాటలన్నారు?" ప్రశ్నలవర్షం కురిపిస్తూ, భర్తకు దగ్గరగా రెండడుగులు వేసి అడిగింది శారద.

"శా...ర...దా ..."కరుణాకరం పిలుపులో సౌమ్యత గోచరించలేదు సరికదా, కర్కశత్వం గోచరించింది.

"........." ఏమిటన్నట్లు అతడి ముఖంలోకి చూసింది

"అవును! నీకెన్ని సార్లో చెప్పాను, నాచుట్టు తిరుగుతూ నాకు అవసరమైన వస్తువు లందించి, ఈ పతిసేవ చర్యలతో నన్ను విసిగించవద్దని! ఏవిలా ఎన్ని చేసినా, నా మనసులోని అభిప్రాయం మారదు!...అంతేకాదు - మర్చిపోవాలని ఎంతో ప్రయత్నం చేస్తోన్న నాకు, అనుక్షణం నీవే 'కల్యాణి' ని గుర్తుచేసి, నువ్వు మరింత దూరం చేసుకుంటున్నావు...ఇప్పుడు చూడు! చిన్నవిషయం - ఇలా తెల్ల జాకెట్టుపై నల్లటి చీరెతో కండ్ల ముందు దగ్గరగా కన్పించవద్దని ఎన్నిసార్లు చెప్పలేదు? ఇవి కల్యాణి కిష్టమైనవనీ. ఇలా డ్రస్ అవద్దని చెప్పలేదూ? ఎందుకు కల్యాణిని గుర్తుచేసి, నన్ను బాధపెడతావ్ శారదా?" శారద కట్టుకున్న చీరెవైపుచూపుతూ, అడిగాడు కరుణాకరం.

"ఎవరు బాధపెడుతున్నది మీరా? నేనా?... 'కల్యాణి'...'కల్యాణి' - అస్తమానమూ ఆవిడ కలవరమేనా? నేనూ ఆడదాన్ని! మీరలా నా ఎదుట మరో స్త్రీనిగురించి కలవరిస్తుంటే, ఎన్నాళ్ళ సహించను?" మరి కాసేపట్లో వర్షించబోయే శ్రావణ మేఘంలాగా కళ్ల నిండుకున్నాయి.

"శారదా!"-ఆవిడ చెప్పబోతున్నదాన్ని అడ్డుకుంటున్నట్లుగా గట్టిగా అరిచాడు కరుణాకరం.

"చెప్పనివ్వండి నన్ను! ఈ సంవత్సరంగా నేనెంత బాధపడుతున్నానో మీరు ఆలోచించారా? మీ ఆలోచనల్లా ఒక్కటే-'కల్యాణి'...అంతే .. రెండేళ్ళక్రితమే పెళ్ళయి,భర్తతో హాయిగాకాపురం చేసుకుంటున్న ఆవిడగారి కలవరంతప్ప కట్టుకున్న భార్యనుగురించి ఏ క్షణంలోనైనా అనుకున్నారా? అంత ప్రేమించినవాళ్లు ఆవిడనే పెళ్ళిచేసుకోకపోయారా?...లోకంలో ఎంతమంది ప్రేమించుకోవడంలేదు? అది విఫలమైతే,మరొకరిని పెళ్ళిచేసుకుని హాయిగా సంసారం చేసుకోవడంలేదు? అందరూ ఇలాగే వున్నారా?...పోనీ, ఆవిడగారిని మీరింతగా ఇప్పటికీ ఆరాధిస్తున్నారుకదా—మరి తనుకూడా మిమ్మల్ని అంతగా ప్రేమించివుంటే, మీతో చెప్పకుండా మరొకరిని పెళ్ళిచేసుకుని వెళ్ళిపోతుందా? పెళ్ళయ్యాకహాయిగా భర్తతో కాపురం చేస్తూ, సుఖంగా వుండడంలేదూ?... మీలాగే ఎప్పుడో జరిగిపోయినదాన్ని గురించి ఇంకా అస్తమానమూ తల్చుకుని ఏడుస్తూ, ఎదుటివారిని ఏడిపిస్తూ కూర్చునివుందా?..." భర్తమీద ప్రశ్నల వర్షం కురిపించింది-చెంపల మీద ధారలుగా కారుతున్న కన్నీటితో!

"శారదా! అనవసరంగా కల్యాణిని గురించి మాట్లాడకు, నాకంటే ఎక్కువ బాధపడుతూనే వుంటుంది కల్యాణి ... నా 'కల్యాణి' దేవతలాంటిది."

"మీకు దేవతే, కాని నా పాలిటి రాక్షసి"— శారదమాట పూర్తవనేలేదు. మరుక్షణంలో ఆవిడ చెంప చెళ్ళుమంది. కరుణాకరం కుడిచేతివేళ్ల శారద చెక్కిళ్ళపై ముద్రవేశాయి.

తీరిందా మీ కోపం? మీరు పెట్టే మానసిక యాతనకంటే, ఈ దెబ్బఎక్కువబాధ కలిగించడం లేదులెండి ...కనీసం కొట్టేందుకైనా నా శరీరాన్ని తాకగలిగారు యీవేళ!' అంటూ, చేతితో చెక్కిళ్ళు తడుముకుంది శారద.

"వెళ్ల శారదా! వెళ్లు!... నన్ను నావేపు

ఒంటరిగా వదలి వెళ్లు" విసుగ్గా అన్నాడు కరుణాకరం.

'కానేపు ఏం ఖర్మ? మీరూ, నేనూ ఎప్పటికీ ఒంటరివాళ్ళమే. ఇన్నాళ్లుగా నా పొడ సహించనట్లు మీరెలా ప్రవర్తించినా ఓపిక పట్టాను. మీ మనసు ఎప్పటికైనా మారకపోతుందా అని ... కానీ ఈ జీవితానికి ఆ ప్రాప్తంలేదు. ఉండలేక ఈవేళ అంటున్నా నీ మాటలు!"

'శారదా! మాట్లాడ కిక."

"ఎందుకలా ఆవేశపడతారు?... పోనీ ఓసారి వెళ్ళి చూసి రాకూడదూ ఆవిడగారిని అస్తమానమూ మిమ్మల్నే జపిస్తూ, భర్తతో సరిగా కాపురం చేయకుండా కూర్చునివుందో లేక హాయిగా సంసారం చేసుకుని సుఖపడుతోందో తెలుస్తుంది"' అని భర్తముఖంలోకి ఒకసారి తీవ్రంగా చూసి, కొనవేళ్ళతో కన్నీరు తుడుచుకుంటూ, మేడమెట్లు దిగి వెళ్ళిపోయింది శారద.

పెళ్ళయిన నాటినుండీ ఆ, ఊ అనడం తప్ప, అదీ తను విధిలేక పలుకరించినపుడు- తనతో ఎక్కువగా మాట్లాడలేని శారద, ఈవేళ అంత తీవ్రంగా మాట్లాడేసరికి కరుణాకరం ఆశ్చర్యపోయాడు. శారద అన్న మాటలు అతడిలో కలకలంలేవదీశాయి 'క. ల్యా ణి .'కల్యాణి అని పెదాలమధ్య గొణుక్కున్నాడు. వెడుతూ వెడుతూ శారదవేసిన ప్రశ్న అతడి చెవిలో పదిసార్లు రింగుమంది. 'ఒక్కసారి వెళ్ళి చూసి రాకూడదూ" అని! .. కొద్దిసేపు అదే ఆలోచించాడు.

గత రెండేళ్ళుగా ఎన్నోసార్లు గుంటూరికి వెళ్ళినప్పుడు 'కల్యాణి'ని చూచి రావాలనిపించేది. కానీ, అప్పటికప్పుడే ఏదో ఒక సమాధానంతో మనసుకు నచ్చజెప్పి, ఆ ప్రయత్నం దాటవేసేవాడు ... శారద అన్నమాటకూడా సబబుగానే వుంది. ఓసారి వెళ్ళి, కల్యాణి ఎలావుందోచూచి రావాలి. చూసొచ్చి, ఇంకా ఈ నాటికీ తనను మర్చిపోలేక కల్యాణి ఎంతగా కుమిలిపోతూ బాధపడుతుందో శారదకు చెప్పాలి - అనుకున్నాడు కరుణాకరం. ఆ నిశ్చయానికి వచ్చాక, మరో క్షణంకూడా ఆలస్యం చేయలేకపోయాడు.

వాచీ చూశాడు. గంట నాలుగున్నర అయింది. విజయవాడనుండి గుంటూరుకి ఓ గంట ప్రయాణం...

నిల్చున్నవాడు అలాగే, మేడదిగి క్రిందికి వచ్చాడు శారదా అని కేకవేశాడు. కోడలు ఇంటికివచ్చిన నాటినుండీ ఎన్నడూ కొడుకు తనంతగా తాను భార్యను పిలిచి మాట్లాడటం ఎరుగని తల్లి సంభ్రమంగా చూసింది వంటింట్లోవున్న శారదని పిలిచి, లోనికి వెళ్ళిపోయింది అంతకంటే ఎక్కువ విస్తుపోతూ, వచ్చి భర్తకెదురుగా నిల్చుంది శారద. ఏమిటన్నట్లు అతడిముఖంలోకి చూసింది.

"నేను గుంటూరు వెడుతున్నాను. కల్యాణిని చూసి వస్తాను." అని జవాబుకోసం చూడకుండా, వీధి వైపు అడుగువేశాడు కరుణాకరం

కోపంలో మాటలమధ్య తనేదో అన్నదానిని అంత సీరియస్‌గా తీసుకుని, కల్యాణిని చూచి రావడానికి అప్పటికప్పుడు బయలుదేరిన భర్తను చూచి ఏమనుకోవాలో తెలియకచూస్తూ నిల్చుండిపోయింది శారద

* * *

గుంటూరులో బస్సుదిగి, రిక్షాలో కూర్చుని బ్రాడీపేట వైపు పోనివ్వమన్నాడు కరుణాకరం. తనకు గుర్తున్న అడ్రసు జ్ఞాపకం చేసుకుంటూ ఇల్లు వెతుకుతూ ఓ పచ్చని క్రొత్త దాబా ముందు ఆగాడు. గేటు ప్రక్కగా నేమ్‌బోర్డు కన్పించింది కె వి. రామారావు బి ఏ బి. ఎల్ అని!

గేటు తీసుకుని లోపలికి వెళ్ళి వరండాలోని కాలింగ్‌బెల్ నొక్కాడు. కొద్ది నిమిషాల తర్వాత లోనుండి గాజుల గలగల, ఘల్లు ఘల్లుమనే మెట్టెల చప్పుడు విన్పించాయి. తలుపు తీయబోయే వ్యక్తి రూపాన్ని వూహించుకుంటూ గుమ్మానికి మరింత చేరువగా నిల్చున్నాడు కరుణాకరం.

తలుపుతీసి, గుమ్మంలోని ఆగంతకుడిని చూచి ఒక్కక్షణం విస్తుబోయి, మరుక్షణంలోనే సర్దుకుని పెదాలమీద చిరునవ్వు వెలిగించుకుని, లోపలి కాహ్వానించింది.

'నువ్వా? కరుణా ...రా ' అని డ్రాయింగ్ రూమ్‌లోకి దారితీసి, "కూర్చో" అని ఓ కుర్చీ చూపింది.

'బాగున్నావా కల్యాణీ?' అన్నాడు కరుణాకరం, ఆవిడను ఆపాదమస్తకం చూస్తూ.

"ఆఁ ... కూర్చోముందు బెజవాడనుండేనా రావడం? అందరూ కులాసాగా వున్నారా?' అంది కల్యాణి, కరుణాకరం కుర్చీకి ప్రక్కగా తలుపు నానుకొని నిల్చుని

కుశల ప్రశ్నలు అయ్యాయి. ఆ తర్వాత కొద్ది క్షణాలు ఇద్దరికీ మాటలు పెగల్లేదు.

'ఏంకల్యాణీ నారాక ఆశ్చర్యంకల్గిస్తోందా?" అన్నాడు

'లేదు కానీ, ఏమిటిలా హఠాత్తుగా దర్శనమిచ్చావ్?"

నిన్నూ, మీ వారిని చూచివెడదామని "

'ఇన్నాళ్ళకు జ్ఞాపకం వచ్చిందా కల్యాణీ?"

లేదు...లేదు...నిన్ను మర్చిపోవడం అసలు సాధ్యం కావడం లేదు నీ జ్ఞాపకాలు నన్ను బ్రతకనీయడం లేదు.' అని చెప్పాలనుకున్నాడు కరుణాకరం కానీ ఎలా చెప్పాలో తోచలేదు. పెదాలు కదిల్చేలోగా కల్యాణి ఇందాకటి ప్రశ్నను మరోసారి వేసింది

పోనీలే ఇప్పటికైనా నేను గుర్తు వచ్చినందుకు సంతోషం." అంది కల్యాణి.

'అసలు నేను గుర్తున్నానా కల్యాణీ?"

'అబ్బే ఎప్పుడో మర్చిపోయాను చాలా తేలిగ్గా అంది.

దెబ్బతిన్నట్టు ఫీలయ్యాడు కరుణాకరం.

'మరి ఏమిటా ప్రశ్న కరుణా? మనుషుల్ని, పరిచయాల్ని మర్చిపోవడం అంత సులభమనుకున్నావా?" ఈ మాట సీరియస్‌గా అన్నదీ సరదాగా అన్నదీ తెలియలేదతడికి.

"... .. ...... .."

'కూర్చో కరుణా ఇప్పుడే వస్తాను" అని లోపలికి వెళ్ళింది కల్యాణి

టేబిల్‌మీద ఓ మ్యాగ్‌జైన్ తీసుకుని పేజీలు తిప్పాడు కరుణాకరం. అతడి కళ్లు అక్షరాలు చూస్తున్నా, మెదడు ఎక్కడో ఆలోచిస్తోంది. తాను తెల్సుకోదల్చింది ఎలా తెలుసుకోవడం?' అని తీవ్రంగా తర్కించుకుంటున్నాడు.

ఓ చేతిలో నీళ్ళగ్లాసు, మరో చేతిలో కాఫీకప్పు తీసుకువచ్చి కరుణాకరం ముందున్న టీపాయ్ మీద పెట్టింది కల్యాణి.

'కాఫీ తీసుకో కరుణా!" అంది

మెల్లగా కాఫీ సిప్‌చేస్తూ ఆలోచిస్తూనే వున్నాడు. కానీ ఎలా అడగడమా అన్నది తోచలేదు.

అతని సంశయాన్ని, ఆలోచనను విడగొడుతూ గడగడా తానే కబుర్లు చెప్పసాగింది కల్యాణి. ఇంటికి వచ్చిన ఏ పుట్టింటివైపు ఆప్తబంధువుతోనో మాట్లాడినట్లుతప్ప ప్రత్యేకత కన్పించలేదు కరుణాకరానికి. ఆవిడ చెప్పే మాటలు వింటోంటే ఒకప్పుడు నీవే నా జీవిత సర్వస్వమంటూ తనతో రోజుల గడిపిన విషయం-అసలు ఈ కల్యాణికి గుర్తులేదా? అనిపించసాగింది. నిశ్చేష్టుడై ఆవిడ మాటలు వినసాగాడు

"నా పెళ్ళికి రాలేదు కదూ కరుణా నీవు!... అలా హఠాత్తుగా, చెప్పకుండా పెళ్ళి చేసుకుని వెళ్ళిపోయానని చాలా కోపం వచ్చింది కదూ?"

'............"

"మా వారిని నీవెప్పుడూ చూడలేదుగా నేనంటే ఆయనకు ప్రాణం! నన్నెంత అభిమానంగా చూస్తారో చెప్పలేననుకో మరి నిజం చెప్పాలంటే

మన ఆనందమునకు పరమావధి పూర్ణారోగ్యము నిరోగమయిన శరీరము ఆనంద నిలయము వ్యాధిని ప్రేరేపించు శక్తులు అనంతము వాటితో పోరాడి గెల్చుటకు

అంబేశ్వర ఆయుర్వేద ఫార్మశీ (రిజిష్టర్డు)

హెడ్డాఫీసు : మారుటేరు, ప.గో జిల్లా, (ఆం.ప్ర)

వారి మందులు పూర్తిగా ఆధారపడదగినవి వెంటనే వ్రాసి సుఖింపుడు

బ్రాంచి ఆఫీసు : విజయవాడ బీసెంట్‌రోడ్ L I.C. ఆఫీసు ఎదురుగా.

పువ్వుల్లో పెట్టి పూజిస్తున్నారని చెప్పాలి కరుణా"

"............"

'మా పెళ్ళయ్యాకనే కట్టించారు యీ బిల్డింగ్. నేను వద్దంటున్నా. నా పేరుమీదుగా కట్టించి. 'కల్యాణి భవన్' అని బిల్డింగ్‌కి పేరు పెట్టారు."

"అలాగా!...బాగుంది." చేతిలోని కాఫీకప్పుని టీపాయ్ మీద పెడుతూ నిర్లిప్తంగా అన్నాడు కరుణాకరం.

"కోర్టునుండి వచ్చే వేళయింది! ఈపాటికి వచ్చేస్తూ వుంటారు. కోర్టునుండి ఇంటికి వచ్చి నన్ను ఓసారి చూసి, నా చేతికాఫీ త్రాగకుండా ఎక్కడికీ, ఆఖరికి క్లబ్‌కి కూడా వెళ్ళరు ఆయన" వీధి గేటువైపు చూస్తూ అంది కల్యాణి.

ఆ మాటలు వినగానే కరుణాకరం మనసులో. మూడేళ్ళ క్రితం ఒకసారి తను వారం రోజుల పాటు వూర్లో లేకపోగా. కల్యాణి అన్నమాటలు. ఆ సంఘటన రక్తాన గుర్తుకు వచ్చింది. 'నిన్ను చూడందే ఓరోజు కూడా వుండలేనే నేనేవాడిని. వారం రోజులు ఎలా వుండగలిగావ్ కరుణా! రోజు కాదుకదా. క్షణం కూడా వుండలేను నేను' అన్న కల్యాణి - ఈమె కాదు అనుకున్నాడు కరుణాకరం...

...కల్యాణి చెప్పేది మౌనంగా వినసాగాడు. దాదాపు పావుగంట ఆవిడ మాటలతోనే గడిచింది. ప్రతి వాక్యంలోనూ, ఆయన' - తను' ఇంతే

"ఏమిటి కరుణా! అలా మాట్లాడకుండా కూర్చున్నావ్"

"అబ్బే! ఏంలేదు. మీ దాంపత్యం ఎలా వుందో నీవు చెప్తే వింటున్నానుకదా ... ఇంతకీ ఆయనతో నీవు బాగా సుఖపడుతున్నావ్ కదూ కల్యాణీ! జీవితం హాయిగా వుందికదా!" కల్యాణి కళ్ళల్లోకి చూస్తూ అడిగాడు.

"ఆ నిజంగా ఆయనలాంటి భర్త లభించడం నా అదృష్టం అనుకోవాలి."

"అలాగా ... ఐతే నీవు గతాన్ని పూర్తిగా మర్చిపోగలిగావన్నమాట' అతడి గొంతులో బాధ స్పష్టంగా ధ్వనించింది.

"సరేకాని కరుణా దాదాపు ఓ పదేళ్ళక్రితం నీకు పెళ్ళయిందంటకదా కార్డయినా పంపలేదేం!" అవసరాన్నిబట్టి నేర్పుగా టాపిక్ మార్చగల చాతుర్యం ఒక్క ఆడదానికే వుంది.

'ఆ నాకోసం కాకపోయినా. అమ్మకోసం - నాన్నకోసం చేసుకోక తప్పలేదు

'అదేమిటి? నీకోసంకాదా నీవు చేసుకుంది'

"నీలాగా నేను ప్రేమను తేలిగ్గా తీసుకోలేకపోయానుకాబట్టి" వెటకారం ధ్వనిస్తున్నట్లుగా నొక్కి పలుకుతూ అన్నాడు.

"మాడు కరుణా ..." ఏదో చెప్పబోయింది కల్యాణి.

ఇంతలో గేటువద్ద స్కూటర్ చప్పుడు వినిపించడంతో గబగబా గేటు తీసేందుకు వెళ్ళింది.

కల్యాణి వెనుక. చేతిలో కోర్టు కాగితాలకట్టతో లోనికి వచ్చిన వ్యక్తిని నిశితంగా ఓసారి చూశాడు కరుణాకరం. అంతగా పొడగరికాడు. ఉన్నఎత్తుకు మించిన స్థూలకాయం వామనరూపు ముఖం

# రత్నాలరాసులు

## సూదిబెజ్జంలో ఒంటె ప్రవేశం

"ధనమూలం ఇదం జగత్, ప్రపంచం ధనంచుట్టూ పరిభ్రమిస్తుంది ధనంవల్ల కాని పనులేవీ ధరిత్రిలో"—అని దృఢంగా విశ్వసించి, ధనసేకరణే ధ్యేయంగా పెట్టుకు జీవించే వాళ్ళకు దేవుడంటే విపరీతమైన భక్తిశ్రద్ధలుంటాయి. వాళ్ళ ధ్యేయసాధన కోసం పేదల ప్రేవుల్ని జంద్యాలుగా వేసుకుందుకు వెనకాడకపోయినా దేవుడికి ముడుపులివ్వేందుకు ముందుకొస్తారు. స్వర్గాన్ని స్వంతం చేసుకోవాలనే వాళ్ళ తాపత్రయానికి అంతుండదు. ఈబాపతు ఓ పెద్దమనిషి. సర్వమానవ సౌభ్రాతృత్వాన్ని సాధన చెయ్యమని బోధలుచేస్తున్న యేసుక్రీస్తు దగ్గరకు వెళ్ళి ఒకనా డడిగాడుట. 'బాబ్బాబు, స్వర్గానికి సులువుగా చేరే మార్గం ప్రబోధించండి నాకు" అని.

జవాబు చెబుతూ. యేసు, అన్ని ధర్మశాస్త్రాలూ యుగయుగాలుగా గొంతెత్తి చాటే స్వర్గ మార్గాన్నిలా సూచించాడు. 'ఏముందీ. అబద్ధాలుచెప్పగూడదు. దొంగతనంచెయ్యగూడదు. వ్యభిచారం చెయ్యకూడదు. నీ తల్లిదండ్రులను సన్మానించు. నీమీద నీకున్నంత ప్రేమను ఇతరులపట్ల ప్రదర్శించి తరించు." అందుకాధనికుడు పకపకలించి, "ఇవన్నీ నేను ప్రతినిత్యంపాటిస్తున్న ధర్మశాస్త్రసూత్రాలే గదుటండీ. ప్రత్యేకించి మీరేదో ప్రబోధిస్తున్నారని విని వచ్చాను" అన్నాట్ట. ఒక్క నిమిషం తన చూపుల్ని అతాడి గుండెల్లో గుచ్చి, మళ్ళీ వెలికితెచ్చి. యేసు ప్రశాంతంగా పలికాడు. 'చాలా సంతోషం. కాని సంపూర్ణత సాధించేందుకు ఇంకో చిన్నపని చేయాల్సి ఉంది. ఇంటికి వెళ్ళి నీకున్న ఆస్తిపాస్తులమ్మి బీదలకు దానాలుచేసి, వచ్చి నన్ను వెంబడించు."

ఈ పిడుగుపాటుకు గుండెలవిసిపోయిన ధనికుడు తిరుగుమాట లేకుండా తిరోగమించాడు. ఆ తరువాత యేసుక్రీస్తన్న వాక్యమిది — "ధనాపేక్ష గలవాడు స్వర్గంలో ప్రవేశించడం సూదిబెజ్జంలో ఒంటె దూరడంలాంటిది" ఆస్తిపాస్తులమ్మడం అంటే ఐహికసుఖాలకూ, ప్రాపంచిక ప్రలోభాలకూ వీడ్కోలు పలకడం. అది చెయ్యలేనివాడు స్వర్గంలో ప్రవేశించడం అసంభవం. ఆ ముష్మికం కావాలనుకున్నవాడు. ఐహికానికి స్వస్తిచెప్పి. యేసును వెంబడించాలనేదే ఈ భావగర్భిత సంఘటనలో గుప్తంగా ఉన్న భావం.

సర్వమానవ సమానత్వాన్ని హర్షించలేక, స్వార్థంలో కొట్టుమిట్టాడుతూ, స్వర్గం కావాలని కలలుగనే ఓ నేస్తం క్రీస్తు జవాబు విని పారిపోతావో, అనిత్యమైన ఈ లౌకికసుఖాలకంటే నీవే ముఖ్యమని క్రీస్తుచెంతకు చేరుతావో, తేల్చుకో. తెల్లవారితే ఈ అవకాశం చేయిజారిపోవచ్చు.

మరుసటివారం మీ కోసం మరొక రత్నాలరాసి.

— యస్. జయకుమార్రావు, ఎం. ఏ.


ఉచితం ఉచితం ఉచితం

మీ ఇంట్లో కూర్చుని బైబిల్ పరిశోధనమీద చక్కటి సర్టిఫికేటు పొందాలన్నా, బైబిల్‌కి సంబంధించిన అందమైన విలువగల పుస్తకాలు కావాలన్నా ఒక కార్డుమీద మీ అడ్రస్‌తో స్పష్టంగా వ్రాయండి. పోస్టు ఖర్చులుకూడా మావే.

ఇదే అడ్రస్:
ఎస్. జాన్ డేవిడ్
నిరీక్షణ
పోస్టు బాక్సు: 320
గుంటూరు-4.

...d Gospel Message Inserted by S. John David Chilakaluripet, Guntur Dist.

వైపు ...డ్డగా ...ట్టతల. తనక్యా ఏం బాపున్నాడని కల్యాణి ఇతడిని అంతగా ఆరాధిస్తోంది - అనుకున్నాడు కరుణాకరం.

ఇద్దరూ డ్రాయింగ్ రూమ్‌లోనికి వచ్చారు. మర్యాదకోసం విష్ చేశాడు కరుణాకరం. కల్యాణి ఇద్దరికీ పరిచయం చేసింది.

కూర్చోండి కూర్చోండి మిమ్మల్నిగురించి నాకు తెలుసు. చూడకపోయినా" అన్నాడు రామారావు వంగి బూట్‌లేస్ విప్పుకుంటూ.

'ఏం చెప్పావేమిటి?' అన్నట్టు కల్యాణి ముఖంలోకి చూశాడు కరుణాకరం. చిరునవ్వునవ్వి లోనికి వెళ్ళిపోయింది కల్యాణి.

కరుణాకరం, రామారావు పరస్పర యోగ క్షేమాలు ముచ్చటించుకున్నారు. "డ్రెస్ మార్చుకుని వస్తాను. కూర్చోండి " అని లోపలి గదిలోకి వచ్చాడు రామారావు.

'కల్యాణి ఏదో చెప్పబోతుండగా సరిగ్గా ఆ సమయంలో వచ్చాడే ఇతడు' అని అతడి రాకను విసుక్కున్నాడు మనసులో కరుణాకరం.. తోచక. టేబిల్‌మీది మ్యాగజైన్ మళ్ళీ చేతిలోకి తీసుకున్నాడు...

లోని గదిలోనుండి మాటలు విన్పించడంతో, కరుణాకరం ధ్యాస అటు మళ్ళింది. వారిద్దరి సంభాషణ చాలా ఆత్రంగా విన్నాడు.

"ఆయనకు కాఫీ ఇచ్చావా కల్యాణీ?" రామారావు గొంతుక.

'ఆ ... మీరివాళ క్లబ్‌ప్రోగ్రాం మానేయండి. అవతల గెస్ట్‌ని కూర్చోబెట్టి మీరు వెడితే ఏం బాపుంటుంది?" కల్యాణి ప్రశ్న.

"అలాగే "

"మీరు వెళ్ళి మాట్లాడుతూ వుండండి: కాఫీ తెస్తాను.. ఆ మాట. కరుణాకరం ఇప్పుడే వెళ్ళిపోతానంటాడేమో ఈ పూట వుండి. రేపు వెళ్ళ వచ్చునని చెప్పండి "

'చిత్తం! రాణీగారి తాలూకు బంధువు కదూ! కాదంటే ఎలా? వెళతానని పరుగెట్టినా, పట్టి బలవంతంగా వుంచుతాను సరేనా డియర్?"

"సంతోషించాంలెండిగానీ, వెళ్ళికూర్చోండి".. కల్యాణి లోనికి వెళుతున్నట్టు పాదాల చప్పుడు.

టవల్‌తో ముఖం తుడుచుకుంటూ, ముందు గదిలోకి వచ్చాడు రా మా రా వు. కరుణాకరాన్ని మాటల్లోకి దింపాడు 'కల్యాణితో పూర్తిగా మాట్లాడేందుకు లే క పో యిం దే?' అన్న భావంతో చికాకుగా వుంది కరుణాకరానికి. అయినా సభ్యత కోసం రామారావుతో మాటాడసాగేడు...

రెండు కప్పులతో కాఫీతెచ్చి, వారిద్దరి ముందు వుంచింది కల్యాణి. కాఫీ తీసుకుంటూ అన్నాడు రామారావు. 'నీవూ అలా కూర్చో కల్యాణీ ... మీ గెస్టుతో మాట్లాడు మరి."

"నా వంతు అయిపోయింది. నేవెళ్ళి వంటపని చూస్తాను. మీరు కానివ్వండి" అని లోపలికి పోయింది కల్యాణి.

ప్రత్యేకించి మాట్లాడవలసిందేమీ లేదుకాబట్టి ఏవో కబుర్లతోనే కాలం గడిపారు ఇద్దరూ కొంచెం సేపు కరుణాకరం లెక్చరరు వుద్యోగం గురించి ఈ కాలపు విద్యార్థుల ప్రవర్తనను గురించీ, మరి కాసేపు కోర్టుల గురించి, కేసుల గూర్చి — ఏవేవో మాట్లాడారు...

...గంట ఎనిమిదయింది. కల్యాణి పిలుపుతో ఇద్దరూ భోజనానికి లేచారు. తను కల్యాణి నడిగి తెలుసుకోలేకపోయినా, కల్యాణీ రామారావుల ప్రవర్తనబట్టి తెలుస్తోంది గదా! అని వినితంగా ప్రతిదీ అబ్జర్వ్ చేయసాగాడు కరుణాకరం. వచ్చేటప్పుడెంత వుత్సాహంగా వచ్చాడో, యిప్పుడంత చిరాకుగా, బాధగా ఫీలవుతున్నాడు. తా నూహించినదొకటి. చూస్తున్నది మరొకటి

భోజనం చేస్తున్నంతసేపూ ఆ భార్యాభర్తలనే పరికించాడు. కల్యాణి అన్న ప్రతిమాటకూ ఏదో ఒకటి రామారావు జోక్ చేయడం ఆవిడ కళ్ళతో చిరుకోపం నటించడం, మధ్యమధ్య తనను సైగ చేసి భర్తను చూపడం, అతడా మందలింపులు లెక్కచేయక పరిహాసాలాడడం - అన్నీ చూస్తున్న కరుణాకరం మనసులో అప్పుడప్పుడు శారద జ్ఞాపకం రాసాగింది.

"ఏమిటి మాస్టారూ అలా లైట్‌గా భోంచేస్తున్నారు? కల్యాణివంట మీకు సరిపడ లేదుకాబోలు ...మా యింటికి ఏ అతిథువొచ్చినా ఒక్క పూటకు మించి, ఎంత బ్రతిమాలినా వుండరు. కారణమేమిటో తెలుసా! - ఈవిడగారి హస్తవభావం ...కానీ నిజం చెప్పాలంటే - నాకు మాత్రం మా కల్యాణి చేత్తో చేసింది దేదైనాఅమృత ప్రాయ మనుకొండి." అన్నాడు రామారావు కల్యాణి కేసి కొంటెగా చూస్తూ.

ఏం జవాబు చెప్పలేక, నవ్వి వూరుకున్నాడు కరుణాకరం ...

.. భోజనాలయ్యాయి. బెడ్‌రూమ్‌కు ముందువైపున్న హాలులో కరుణాకరానికి పడకవేశారు. పడుకున్నా నిద్రరాలేదు కరుణాకరానికి కల్యాణి రెండేళ్ళక్రితం తనతో ప్రవర్తించిన తీరు, అన్న మాటలు, చేసిన వాగ్దానాలు, తామిద్దరూ గడిపిన మధుర క్షణాలు ఒకవైపు - కల్యాణి భర్తతో వుంటున్న తీరు, వారిద్దరి అన్యోన్యత, సంభాషణలు మరోవైపు అతడి మెదడును వుక్కిరి బిక్కిరి చేశాయి. తన మనసులో ప్రతిష్ఠించుకుని, ఇప్పటికీ ఆరాధిస్తున్న కల్యాణికీ ఈ కల్యాణికీ ఎక్కడా సామ్యం వీసమైనా తోచలేదు

ఇంతలో పడకగదిలోనుండి తగ్గు స్థాయిలో ఏవో మాటలు వినబడటంతో కరుణాకరం ధ్యాస అటు మళ్ళింది...

'రేపు వుదయం అయిదున్నరకల్లా వెళ్ళిపోవాలి. మళ్ళీ మూడు రోజుల తర్వాత వస్తాను" రామారావు కంఠం.

'మూడురోజులా? అయినా ఇప్పుడు మూడు రోజులని చెప్పి ఆరురోజులకు వస్తారు" కల్యాణి మాట.

"ఏం వుండలేవా? నాకుమాత్రం నిన్నిక్కడ ఒంటరిదాన్ని వదలి అక్కడే కూర్చోవాలని వుంటుందాయేం దేవీ?"

'చాల్లెండి మీ మాటలూ-మీరూనూ."

'పోనీ ఆ మూడురోజుల వంతు ఇప్పుడే..."

ఆ తర్వాత అతడి మాట వినబడలేదు.

'ఉష్ మెల్లిగా.. అవతలి గదిలో అతడు వినగలడు."

'పెళ్ళయినవాడు అతడికి మాత్రం తెలియనిదేముందిలే , రేపటినుండీ మూడురోజులు వంటరి పడక ఇప్పుడయినా కాస్త దగ్గరకు జరగరాదూ"

అబ్బ: ఏమిటండీ "......

...ఆ తర్వాత మాటలు వినబడలేదు. గాజుల గలగల, ఏవోగుసగుసలు, మెల్లగానవ్వులు కొంతసేపటికి మంచం కదిలిన చప్పుడు...ఇవి కరుణాకరాన్ని నిద్రపోనీయలేదు. ఎప్పుడో ఓసారి శారద తనచేతి కేదో అందిస్తున్నపుడు ఆవిడ చేయి తగలకుండా తాను తీసుకొన్నప్పటి ఆవిడ రూపం కరుణాకరం మదిలో మెదిలింది. అతడి మనసులో మొదటిసారిగా శారదపై జాలి కలిగింది...ఏవేవో ఆలోచనలతో అర్ధరాత్రివరకూ నిద్ర పట్టలేదు. మంచినీళ్లు త్రాగుదామని లేచి మూలనున్న టేబిల్ వద్దకు నడిచాడు. గ్లాసులో నీళ్ళువంచి త్రాగుతుండగా, అప్రయత్నంగానే కరుణాకరందృష్టి ప్రక్కగదివైపు మళ్ళింది. గాలికి కిటికీతెర కదలాడడంతో పడకగదిలోపలి భాగం అతడి కళ్ళకు కన్పించింది సన్నగా వెలుగుతున్న నీలిరంగు బెడ్‌లైట్ గదిని పూర్తిగా చీకటి చేయలేక పోయింది . పక మీద ఒకరిలో ఒకరు లీనమయేంత చేరువగా కల్యాణీ రామారావులు-రామారావు నంటుకుపోయి అతడి ఛాతిలో ముఖం దాచుకున్న కల్యాణి కల్యాణిని తనలో చేర్చుకుంటున్నట్లుగా ఆవిడ వీపు మీదుగా అతడి చేయి.నిద్రలో తొలగిపోయిన బెడ్ షీట్ వారిద్దరి అర్ధనగ్న శరీరాలను పూర్తిగా కప్పలేక పోతోంది -

కరుణాకరం చే తి లో ని గ్లాసు ఠంగుమని చప్పుడుచేస్తూ క్రింద పడింది. పొరబాటుకు ...




కప్పుకుని గ్లాసు తీసి టేబిల్‌మీద పెట్టాడు. ఆ చప్పుడుకు పక్కన మెలకువవచ్చి ఇవతలి వైపు తిరిగింది. సర్దుకుని పడుకున్నారు ఇద్దరూ.

మళ్ళీ పడకమీదికి చేరిన కరుణాకరం మనసు పరిపరి విధాల పోయింది. శారద-కల్యాణి ఒకరు మార్చి ఒకరు అతడి కళ్ళముందు కదలాడారు. చివరికతడికి, ఒకప్పుడు కల్యాణి తనను ప్రేమించిందా లేక ప్రేమించినట్లు నటించిందా అన్న అనుమానం కలిగింది నిజంగా తనను మనస్ఫూర్తిగా ప్రేమించివుంటే, ఇప్పుడు మరొకరితో హాయిగా ఎలా సంసారం చేయగలుగుతోంది?— అన్న ఆలోచన అతడి మనసును తొలిచివేసింది. ఆలోచనలతో వేకువ జామున ఎప్పుడో నిద్ర పట్టింది... .

...కరుణాకరానికి మెలకువ వచ్చేసరికి, దాదాపు ఏడయింది మంచం మీదనుండి లేవగానే ఎదురుగా నవ్వుతూ కల్యాణి కన్పించింది.

'చాలా తొందరగానే మెలకువ వచ్చిందే!" అంది పరిహాసంగా.

మౌనంగా బాత్‌రూమ్‌వైపు అడుగు వేశాడు కరుణాకరం అవశిష్టాలు తీర్చుకుని గదిలోకివచ్చి డ్రెస్ చేసుకునేసరికి కాఫీ కప్పుతో కల్యాణి వచ్చింది.

ఏమిటప్పుడే బట్టలేస్తున్నావ్! అంతతొందరగా వెళ్తావా!'

"వెళ్ళాలి కల్యాణీ వెంటనే వెళ్లాలి '

"ఏం ముళ్ళమీద వున్నట్టు వుందా ఇక్కడ "

"..........."

"సరే, ముందు కాఫీ తాగు చల్లారితే నీవు తాగలేవుగా"

కాఫీకప్పు అందుకుని, ప్రక్కరూమ్‌వైపు చూశాడు కరుణాకరం.

"ఆయనలేరు. కోర్టుపనిగా హైద్రాబాదు వెళ్ళవలసివచ్చింది. తెల్లవారుజామున ఓ ఫ్రెండ్ కారులో వెళ్ళారు. నిన్ను నిద్రలేపడమెందుకని, నన్ను చెప్పమన్నారు." అంది కల్యాణి.

"బసీ..." కాఫీకప్పు టేబిల్‌మీద పెడుతూ అన్నాడు.

"మీ ఆవిడనుకూడా తీసుకరాక పోయావా కరుణా! మాకెవ్వరికీ చూపకుండా దాచుకుంటావా! పోనీ ఈసారు వచ్చేటప్పుడు తప్పక తీసుకురా! ఇద్దరూ రెండురోజులుండి వెడుదురుగాని!"

'చూద్దాం ..నిన్నోమాట అడగనా కల్యాణీ?"

ఒక్కక్షణం అతడి కళ్ళల్లోకి చూసింది.

"నీ వడగబోయేదేమిటో నాకు తెలుసు కరుణా! 'ఒకప్పుడు నన్నంతగా ప్రేమించి, నేను లేనిదే బ్రతకలేను అనే దానివి, ఇప్పుడవన్నీ మర్చిపోయి భర్తతో సుఖంగా నవ్వుతూ, నవ్విస్తూ ఎలా వుండగలుగుతున్నావ్?' అనేకదూ నీ ప్రశ్న? నిన్న సాయంత్రం నీవు వచ్చినప్పటినుండీ చూస్తూనే వున్నాను, నీ కళ్ళల్లోని భావాన్నీ, సందేహాన్నీ నేను చదవలేకపోలేదు. అందుకే నేనే కల్పించుకుని నన్నుగురించీ, మా వారిని గురించి ఎన్నో కబుర్లు చెప్పాను. రాత్రంతా నీవు ఏమి ఆలోచించి వుంటావో నాకు తెలియకపోలేదు. కదూ!"

"........." తన మనసులోని అభిప్రాయం ఆవిడకెలా తెలిసిందా! అని ఆవిడవంక చూశాడు కరుణాకరం.

'ఒక్క మాట చెప్పనా కరుణా? ...ప్రేమ వేరు-పెళ్ళి వేరు పెళ్ళికాకముందు ప్రాయంలో వున్న యువతీ యువకులు ఎన్నో అనుకుంటారు. ఏవో బాసలు చేసుకుంటారు నిజమే ఆ వయసు ఆ పొంగు అలాంటిది 'ప్రేమించినవారినే పెళ్లాడాలి. లేకపోతే జీవితం అవసరంలేదు' అనుకొనే మాటకూడా వాస్తవమే కానీ విధి అనుకూలించనపుడు చేయగలిగినదేమీలేదు ప్రాణత్యాగం చేసుకోవడం ఆజన్మాంతం ఒంటరిగా వుండిపోవడం అందరికీ, అన్ని సందర్భాలలోనూ సాధ్యపడేది కాదు. పెళ్ళంటూ జరిగాక, ఆ సాంఘిక నియమానికి కట్టుబడి వుండటం ధర్మం. అంతేకాదు - గత జలసేతు బంధనంతో వర్తమానాన్ని నరకం చేసుకోవడం అవివేకం అవుతుంది ఆడదైనా, మగవాడైనా పెళ్ళయాక అవతలి వ్యక్తిని అభిమానించి ఆదరించడం తప్పనిసరి అంతేకాని, ఎప్పటికీ తను బాధపడుతూ, తన జీవితంలో ప్రవేశించిన వ్యక్తినికూడా బాధపెట్టడం మంచిదికాదు. ఆ మాత్రంచేత గతంలోని ప్రేమ నాటకమనుకోడం సమంజసమూ కాదు. నీ పెళ్ళయ్యాక శారదను నీ వెలాచూస్తున్నావో నేను తెలుసుకుంటూనే వున్నాను. ఆ విషయం తల్చుకుని ఒక్కొక్కసారి నేనెంత బాధపడతానో నీకు చెప్పినా ఇప్పుడు అర్థంచేసుకోలేవు."

"నీకు తెలుసా కల్యాణీ!" ఆశ్చర్యంగా అన్నాడు కరుణాకరం.

"ఆ! అన్నీ తెలుసు! నీకిదిచెప్పడానికే రాత్రి వుండి, ఈ వుదయం వెళ్ళమని వారిచేత చెప్పించాను...నామీద నీకున్న ప్రేమకు గుర్తుగా ఒక్క మాట ఇస్తావా కరుణా?'

"ఏమిటి కల్యాణీ?"

"శారదను సరిగా చూసుకుంటానని మాటఇవ్వు! నామీది అభిమానాన్ని, ప్రేమను శారదమీద చూపు! తను సంతోషపడి, నిన్ను సంతోషపెడుతుంది."

"చూద్దాం! ప్రయత్నిస్తాను."

నీవు మాట చెప్పాక, తప్పవని నాకు తెలుసు కరుణా నాకా నమ్మకముంది ..ఈ సారు వచ్చేప్పుడు శారదను తీసుకవస్తావుకదూ "

'అలాగే! ... వస్తాను కల్యాణీ ... బస్ అందకపోతే, కాలేజీకి లేటవుతుంది." అని వరండాదాటి గేటువైపు నడిచాడు కరుణాకరం.

"మంచిది. వెళ్ళిరా!" అని గేటువద్ద నిల్చుని వెళ్ళే కరుణాకరాన్ని చూస్తుండిపోయింది కల్యాణి.

* * *

ఇంట్లోకి వచ్చిన కరుణాకరం. సరాసరి మేడమెట్లెక్కి గదిలోకి వెళ్ళాడు. శారదా, శారదా!' అని కేకవేశాడు. అతడి రాకకోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్న శారద మేడమీదికి వెళ్ళింది. భర్తకెదురుగా నిల్చుంది. 'ఏమిటన్నట్లు?'... తనకెదురుగా నిల్చున్న శారదను ఆపాదమస్తకం చూశాడు కరుణాకరం. అతడి కళ్ళకు శారద మొదటిసారిగా చాలా అందంగా కన్పించింది

"శారదా " అన్నాడు సౌమ్యంగా, దగ్గరకు రమ్మని చేతులు చాపుతూ!

ఆశ్చర్యపోతూ, అతడికి దగ్గరగా వెళ్ళింది శారద.

చేరువగా వచ్చిన శారదను రెండు చేతులతో చుట్టివేసి, ఆప్యాయంగా కౌగిలించుకుని, "నిజం శారదా " అన్నాడు.

భర్తలో వచ్చిన మార్పును సంభ్రమంగాచూస్తూ "ఏమిటండీ?" అంది మెల్లగా.

"నీ వన్నది నిజం "అని ఏదో అడుగబోతున్న శారద పెదవులను తన పెదవులతో మూసివేశాడు కరుణాకరం.

★

## చలోక్తులు

గుండెలు మండే రెండు సమస్యల మీద ప్రభుత్వం వైఖరిపై న ముళ్ళపూడి వెంకటరమణ విసుర్లు.

ఆహారసమస్యా ...తగినంత తిండి ఉంటేగదా దాన్నిగురించి తన్నుకు చావడానికి.లేదు లేదనడానికి సభలూ చప్పట్లూ ఏల.జనంకూడా లేనితిండి గురించి ఆలోచించడానికి విసుగేసి సినిమాలకు పోతున్నారు.

* * *

మందులూ-ఆస్పత్రులూ సమస్య. పరిస్థితి అధ్వాన్నంగావుంది. ఇప్పటికే కొన్నిమంచి మందులవల్ల ఆయుర్దాయం పెరిగింది. పుట్టినజనం చచ్చుకోరు. కొత్తజనంవచ్చి పడిపోతున్నారు. ఇలాటప్పుడు సభలుపెట్టి పరిస్థితిబాగుపరిస్తేఎంతప్రమాదం-ఆఁ

* * *

అందుకని సర్కారువాడేంచేశాడు. ముద్దు పెరించి మాట్లాడుకుందాం అన్నాడు. కరువులతో ఆకలిబాధలతో పన్నులతో ఆపన్నులతో సంపన్నులతో బాధపడుతున్నజనం దృష్టి ముద్దులమీదకి మళ్ళించడం కామెడి కాదూ! ఆ మాటకొస్తే అద్భుతమైన ట్రాజీకామెడీ!